క్లుప్తంగా

‘ఎయిడ్స్’పై అవగాహన

దుమ్ముగూడెం: ప్రజలందరూ ఎయిడ్స్ వ్యాధిపై అవగహన కలిగి ఉండాలని వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్స్ సూపర్ వైజర్ మధుబాబు సూచించారు. గురువారం మండలంలోని తూరుబాక గ్రామంలో ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగహన కల్పించారు. హైచ్ఐవీ అనేది అంటువ్యాధి కాదని, సురక్షితం కాని లైంగిక సంబంధాలు, ఎయిడ్స్ బాధితుడి నుంచి రక్తమార్పిడి, కలుషిత ఇంజక్షన్లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుంచి జన్మనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా చంద్, లింక్ వర్కర్ జరీనా, ఏఎన్ఎంలు నాగమణి, పద్మ,ఆశా వర్కర్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మణుగూరురూరల్: సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్, ఇతర సమస్యల పరిష్కారానికి గుర్తింపు కార్మిక సంఘం చొరవ చూపాలని మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్లు కోరారు. గురువారం ఈ మేరకు గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈపీ ఆపరేటర్లు మాట్లాడుతూ.. ఈపీ ఆపరేటర్లకు వన్‌టైం సెటిల్‌మెంట్ కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాల రీత్యా పర్మినెంట్ సర్క్యూలర్ జారీ చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈపీ ఆపరేటర్లు ఎస్‌డీ నాసర్‌పాషా, మేకల ఈశ్వర్, జానకిప్రసాద్, కోడిరెక్కల శ్రీనివాస్, ఎస్‌గట్టయ్య, మల్లికార్జున్, నయమత్ హుస్సేన్, నరహరి, హుస్సేన్ ఖాన్, ప్రతాపరెడ్డి, కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

రైతుల కోసమే రహదారి

అశ్వారావుపేటరూరల్: ఆయిల్‌ఫెడ్ నిధులతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు ఓ రైతు సంఘం నాయకుడి ప్రయోజనార్థం నిర్మించారనే విమర్శల నేపథ్యంలో స్థానిక రైతులు దీనిపై స్పందించారు. పామాయిల్ రైతుల సౌకర్యం కోసమే రోడ్డును నిర్మించినట్లు వారు వెల్లడించారు. గురువారం స్థానిక రైతులు మాట్లాడుతూ.. అశ్వారావుపేటలోని భద్రాచలం మార్గంలో 3వ కిలోమీటర్ వద్ద నుంచి పొలాలకు వెళ్లేందుకు ఆయిల్‌ఫెడ్ నిధులతో గ్రావెల్ రోడ్డు.. ఈ మార్గంలో పామాయిల్ తోటలున్న సుమారు 60 మంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు శీమకుర్తి వెంకటేశ్వరరావు, గారపాటి దశరథం, పీవీ రామారావు, ఆరేపల్లి చంద్రశేఖర్, సూర్యనారాయణరాజు, పుష్కర్, గుండు రాధాస్వామి, కుంచం జవహర్, పొట్టి జగదీష్ పాల్గొన్నారు.

అక్రమ రవాణాను అరికట్టాలి

ములకలపల్లి: మానవ అక్రమ రవాణాను అరికట్టడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఐసీడీఎస్ దమ్మపేట క్లస్టర్ సీడీపీఓ వి.జ్యోతి అన్నారు. మానవ అక్రమ రవాణాపై హైదరాబాద్‌కు చెందిన ప్రజ్వల సంస్థ ఆధ్వర్యంలో దమ్మపేట, అశ్వారావుపేట, చండ్రుగొండ ప్రాజెక్ట్‌పరిధిలోని అంగన్‌వాడీ ఉద్యోగులతో మండలపరిధిలోని జగన్నాథపురంలో గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. మారుమూలగ్రామాల ప్రజలు మధ్యవర్తుల మాయమాటలునమ్మి మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చండ్రుగొండ, అశ్వారావుపేట క్లస్టర్ సీడీపీఓలు నిర్మలాజ్యోతి, ప్రమీల, ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ శ్యావ్య. శృతి, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్లు శివ, అనిల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, మాధవీలత, మేరీ, గంగాజలం, అరుణ, హైమావతి, విజయ, సామ్రాజ్యం. జయసుందరి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐఏఎస్ అధికారిని కలిసిన రోశిరెడ్డి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం మాజీ సభ్యుడు గురువారం హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఏ.శరత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ప్రసాదాన్ని అందించి, శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించారు. గతంలో డాక్టర్ శరత్ భద్రాచలం ఐటీడీఏ పీఓగా విధులు నిర్వహించి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి స్థాయికి చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భద్రాచలం రాముల వారిని దర్శించుకుని భద్రాచలం ఐటీడీఏకు పూర్వ వైభవాన్ని తీసుకుని వచ్చే చర్యలు తీసుకోవాలని రోశిరెడ్డి కోరారు.

ఆర్థిక సాయం

కరకగూడెం: కరకగూడెం గ్రామ పంచాయతీలో గుమస్తాగ విధులు నిర్వహిస్తున్న ఇల్లందుల పిచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్నారు. అదే గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ మెంతిని శంకర్, తాటిగూడెం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ దొడ్డి సూర్యం ఇళ్లలు ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయాయి. ఈ ముగ్గురి పరిస్థితి తెలుసుకున్న మండల ఎంపీఓ కుమార్, 16 గ్రామపంచాయతీల కార్యదర్శులు గురువారం బాధితులను వారివారి స్వగృహాల వద్ద పరామర్శించారు. ఒక్కొక్కరికి రూ.6,500 చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఏదోరూపంలో ఆదుకుని అండగా నిలబడాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు ‘సంక్రాంతి’

- రంగవల్లులకు రంగులద్దిన విద్యార్థులు
- భోగి మంటలు, బొమ్మల కొలువుతో సందడి


అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోగి వేడుకలు


మణుగూరురూరల్: రంగు రంగుల ముగ్గును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


చండ్రుగొండ: జిల్లా పరిషత్ పాఠశాలలో ముగ్గుల పోటీలు..


భద్రాచలంఅర్బన్: గిరిజన ఉపాధ్యాయ విద్య కళాశాలలో సంక్రాంతి సంబురాలు..


మణుగూరురూరల్: భోగి మంట చుట్టూ విద్యార్థుల నృత్యం

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థినులు జి.సంధ్య దుర్గాభవాని, స్పందన, హస్మిత, ఇందు, ఉమశ్రీలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు కృష్ణకుమారి, రాజ్యశ్రీ, సత్యవాణి, కరుణ, ఆదిలక్ష్మి, సుమిత్ర, మహేశ్వరి, సృజన, కవిత, వాజీద్, లక్ష్మణ్, రాములు, మధు, నరేష్ పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలు, మండలంలోని ఊట్లపల్లి, వినాయకపురం, నారాయణపురం, గుమ్మడవల్లి, ఆసుపాకతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి, భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి.. ఆ తర్వాత భోగి మంట వేసి సందడి చేశారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాల్లో హెచ్ఎం హరిత, ఉపాధ్యాయులు నరసింహారావు, బాలస్వామి, సలీమ్ పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో భోగి, సంక్రాంతి, బొమ్మల కొలువు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు వేసి బొమ్మల కొలువు చేశారు. విద్యార్థులను అలంకరించి భోగి పళ్లు పోశారు. రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మండల, పట్టణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యాలయాల్లో ముందస్తు సంక్రాంతి పర్వదినే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, మాంటిస్సోరి–సత్యభాస్కర, శ్రీచైతన్య, శ్రీవిజ్ఞాన్, అరుణోదయ తదితర పాఠశాలల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు రంగు రంగుల ముగ్గులతో పాఠశాలల ఆవరణాలను తీర్చిదిద్దారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేయగా.. పలువురు విద్యార్థులు హరిదాసు వేషాధారణలలో, విచిత్ర వేషధారణల్లో అలరించారు.మరికొందరు విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. భోగి మంట వేసి దాని చుట్టూ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సందడి చేశారు. ఎక్సలెంట్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండి.ఖాదర్, చైర్మన్ ఎండి.యూసఫ్ షరీఫ్, డైరెక్టర్ యాకుబ్ షరీఫ్, మాంటిస్సోరి పాఠశాలలో ప్రిన్సిపల్ ఐసక్ థామస్, డైరెక్టర్ ముల్లంగి శివారెడ్డి, అరుణోదయ పాఠశాలలో కరస్పాండెంట్ మాదాసు అరవింద్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జూదంపై ఉక్కుపాదం


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ రహిమాన్

చండ్రుగొండ: కోడిపందాలు, పేకాటలతోపాటు జూదం ఏ రకమైనప్పటికీ ఉక్కుపాదం మోపనున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహిమాన్ జూదరులకు హెచ్చరించారు. చండ్రుగొండ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రత్యేకంగా కోడిపందాలు, పేకాట, కోసాట లాంటివి ఆడినా, నిర్వహించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూదం ఆడేవారు ఎంతటి వారైన ఉపేక్షించబోమన్నారు. జూలూరుపాడు సర్కిల్ పరిధిలోని జూలూరుపాడు, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మడలాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. జూదం సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సమావేశంలో సీఐ శ్రీనివాసరావు, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు ఎస్ఐలు మాచినేని రవి, షాహిన, పురుశోత్తం పాల్గొన్నారు.

తోపుడు బండ్లు అందజేత


తోపుడు బండ్లను అందిస్తున్న ఐటీసీ, రోటరీ ప్రతినిధులు

బూర్గంపాడు: సారపాకలో గురువారం ఒంటరి మహిళలకు, వితంతువులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో తోపుడు బండ్లను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జయంత్‌కుమార్ దాస్ మాట్లాడుతూ.. తోపుడు బండ్లు ఇవ్వటంతో పాటుగా వ్యాపార వృద్ధి కోసం ఆర్థికసాయమందిస్తున్నామన్నారు. ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ సిద్దార్థ మొహంతి, ప్రణవ్ శర్మ, రాజశేఖర్, చెంగలరావు,ప్రఫుల్, యాగి చంద్రశేఖర్, నాగమల్లేశ్వరరావు, ప్రతాప్, కేవీఎస్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

అశ్వాపురం: డిగ్రీలు, పీజీలు చేసి నిరుద్యోగంతో కుటుంబ పోషణకు రవాణా రంగంలో ఫైనాన్స్ కంపెనీల ఆర్థిక సహాయంతో ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్న డ్రైవర్లను ప్రభుత్వం ప్రత్యేక పథకం ద్వారా ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఏఐటీయూసీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఆటో ఓనర్లు, డ్రైవర్లు ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఆటో యూనియన్ నాయకులు బాగోతపు సతీష్, యాదగిరిరెడ్డి, కోటేశ్వరరావు, సీతయ్య, చెలికాని శ్రీను, చంద్రం, కొమ్ము రాంబాబు, రాజులు, ఎం.రాంబాబు, మనోజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన


సత్తా చాటిన గురుకుల విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

దమ్మపేట: రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌లో సత్తా చాటిన దమ్మపేట గురుకుల విద్యార్థులను, ప్రిన్సిపాల్ జానునాయక్ గురువారం అభినందించారు. తెలంగాణ గిరిజన గురుకులాలకు, రాష్ట్ర స్థాయిలో ఇగ్నైట్ ఫెస్ట్‌ను, ఈనెల 8 నుంచి 10 వరకు భద్రాచలంలో నిర్వహించారు.

ఈ ఇగ్నైట్ ఫెస్ట్‌లో దమ్మపేట గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఫ్యాన్సీ డ్రెస్, స్పాట్ డ్రాయింగ్, తెలుగు హ్యాండ్ రైటింగ్, యూత్ పార్లమెంట్ తదితర విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, బహుమతులను పొందారు. సత్తా చాటిన వారిలో సాత్విక్, అఖిల్, హేమంత్, భరత్, రామ్‌చరణ్, విష్ణువర్ధన్ తదితరులు ఉన్నారు. వీరిని ప్రిన్సిపాల్ జానునాయక్, వైస్‌ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్, బాలాజీ అభినందించారు.

సెలవులకు ముందే సిద్ధపడండి

మణుగూరురూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సెలవులకు ఊళ్లకు వెళ్లే వారు ముందుగానే తమ ప్రయాణాలకు సిద్ధం కావాలని మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి గురువారం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం నేపథ్యంలో సాధారణ సమయాల్లోనే బస్సులు రద్దీగా ఉంటున్నాయని, సెలవుల్లో రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. పండగ రోజు వరకు చూడకుండా వీలైనంత ముందుగానే తమ తమ ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

దమ్మపేట: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మండలంలోని గండుగులపల్లి నివాసంలో మంత్రి తుమ్మలను, సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పర్యవేక్షణ, అధికారులతో సమీక్ష సమావేశం కారణంగా అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, అధికారులు కలిశారు. నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో పాటుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తుమ్మలను కలిశారు.

‘అన్నపూరిణి’ని నిలిపివేయండి

భద్రాచలంఅర్బన్: బ్రాహ్మణ సమాజాన్ని అగౌరవ పరచేలా నిర్మించి విడుదల చేసిన అన్నపూరిణి చిత్రాన్ని వెంటనే నిలిపివేయాలని గాయత్రి బ్రాహ్మణ–సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామా వఝల రవికుమార్ శర్మ డిమాండ్ చేశారు. అయోధ్యలో రామాలయం ప్రారంభించబోతున్న ఈ సమయంలో ఒక సమాజాన్ని కించపరిచే విధంగా చిత్రం నిర్మించి విడుదల చేస్తుంటే సెన్సార్ వాళ్లు ఆ సినిమాకు అనుమతి నిరాకరిస్తే బాగుండేదని అన్నారు. సినిమాను వెంటనే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మా అసోసియేషన్ పెద్దలు స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయబడతామని తెలియజేశారు.

బహుమతులు ప్రదానం

మణుగూరురూరల్: మండలంలోని సాయినగర్‌లో గల కిన్నెర కల్యాణ మండపంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వాసవిక్లబ్, వనిత వైభవ్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతీమణి ప్రమీల హాజరై మాట్లాడారు. వాసవీక్లబ్ అధ్యక్షుడు కేశ ప్రసాద్, కార్యదర్శి మిట్టపల్లి శ్యామ్, కోశాధికారి నాగరాజు, వనిత క్లబ్ అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి, కార్యదర్శి తమ్మిశెట్టి వసుధ, కోశాధికారి పాలవాయి వసుంధర్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను వినియోగించుకోవాలి


కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు: విద్యాబోధనలో సాంకేతికతను వినియోగించుకుని సులభతరంగా పాఠాలను బోధించాలని పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మోరంపల్లిబంజరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంట్రాక్టెడ్ ఫ్లాట్ ఫ్యానల్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కూడా పాఠాలను నేర్చుకునేందుకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. ప్రపంచంతో పోటీపడేందుకు సాంకేతిక మాధ్యమాలను తప్పకుండా విద్యార్థులు, ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రజ్ఞా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. 44 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందించి మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో లబ్ధిదారులకు ఆర్థికసాయం పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ తిరుమలాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రైతులను కలిసిన ఎమ్మెల్యే..

గోదావరి నుంచి ఐటీసీ పీఎస్‌పీడీకి నీటిని తరలించేందుకు కొత్తగా వేస్తున్న పైప్‌లైన్ల కింద భూములు కొల్పోతున్న రైతులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఇరవెండిలో రైతులను కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. పైప్‌లైన్ కింద భూములు కొల్పోయిన రైతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీసీ యాజమాన్యంతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బట్టా విజయ్‌గాంధీ, మాజీ సర్పంచ్ అరియం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం పోరాడేది సీపీఐనే..


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు కల్లూరి వెంకటేశ్వరరావు

చర్ల: ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడేది సీపీఐనేనని, ఈ పార్టీని ప్రజలు మరింతగా ఆదరించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. చర్లలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో గురువారం మండల కమిటీ సమావేశం పార్టీ సీనియర్ నాయకుడు నానిపల్లి భద్రం అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా కల్లూరి వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. నిరంతరం సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాల ఫలితంగా ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరిస్తున్నాయని అన్నారు. ప్రజాపోరాటాలకు వేదిక అయిన సీపీఐ పార్టీ 2024 సభ్యత్వాలను ఈ నెల 25 లోగా పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యుడు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూపా పోతయ్య, నాయకులు ఎంపీటీసీ సభ్యుడు పాలంచ రామారావు, నాయకులు నూపా తిరుపతిరావు, పాలెం సత్యనారాయణ, మల్లం నాగేశ్వరావు, కోడిరెక్కల నాగేశ్వరావు, ఉప్పులూరి నాగరాజు, శ్రీను, సందీప్, ముత్తయ్య, ముసికి రాజా, గంగయ్య, పొడియం సీతయ్య, పొడియం గంగయ్య, మడివి దేవయ్య, చిన నర్సింహారావు, వెంకట్రావు, నారాయణరాజు, నాగేశ్వరావు, వెంకటనర్సమ్మ, కాకర్ల అనుసూయ పాల్గొన్నారు.

సందడి చేసిన సర్పంచ్‌లు


విహారయాత్రలో సందడి చేస్తున్న సర్పంచ్‌లు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల సర్పంచ్‌లు సందడి చేశారు. ఐదేళ్ల కాలం పాటు విధి నిర్వహణలో తలమునకలైన వారు.. త్వరలో వారి పదవీ కాలం పూర్తి కానుండడంతో ఆట విడుపుగా విహార యాత్రను ఏర్పాటు చేసుకున్నారు. మండలంలోని దుమ్ముగూడెం సమీపంలోని గోదావరి ఆనకట్ట వద్ద ఏర్పాటు చేసుకున్న విహారయాత్రలో గడిచిన ఐదేళ్ల కాలంలో మండలంలోని ఆయా పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చర్చించుకున్నారు. గ్రామాల్లో ఎదురైన మదురానుబూతులను పంచుకున్నారు. అనంతరం అందరూ కలిసి సమూహిక విందు ఆరగించి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఓబన్న జయంతి

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఒబన్న జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన వీరోచి పోరాటాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్లపు లక్ష్మీపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపు నరసింహారావు, ఉప్పల సతీష్, నరాల శ్రీను, జక్కుల అబ్బులు, నారం జగదీష్, నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీను, శివరాత్రి శ్రీరామ్మూర్తి, గ్రామపెద్దలు బండారు వెంకటేశ్వరరావు, గండికోట సాయిబాబా పాల్గొన్నారు.

కరకగూడెం: స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని గురువారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు శివరాత్రి మధు ఆధ్వర్యంలో భట్టుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మధు మాట్లాడుతూ.. వడ్డెర కులస్తులు యేళ్ల తరబడి ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధికి ప్రభుత్వాలు చొరవ చూపి వారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు సూర ఉప్పల్లయ్య, మండల యూత్ అధ్యక్షుడు బొంత సాగర్, నాయకులు శివరాత్రి సతీష్, సాగర్ పాల్గొన్నారు.

హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

మణుగూరురూరల్: సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య సింగరేణి యాజమాన్యానికి కోరారు. గురువారం మణుగూరు ఏరియాలోని కేసీహెచ్‌పీలో కాంట్రాక్ట్ కార్మికులతో జరిగిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాలిచాలనీ వేతనాలతో కుటుంబ పోషణ భారమై కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనంతో పాటు సింగరేణి ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం, వసతి సౌకర్యం కల్పించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తాననన్నారు. సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఆదెర్ల సురేందర్, బ్రాంచ్ నాయకులు ఆవుల నాగరాజు, సుభాని, శ్రీను, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి భవిష్యత్ కోసం పోరాడుతాం


సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య

మణుగూరురూరల్: సింగరేణి భవిష్యత్తు కోసం, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మణుగూరు ఏరియాలోని ఓసీ2, కేసీహెచ్‌పీ, మణుగూరు ఓసీ గనులలో జరిగిన సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల్లో ఏఐటీయూసీకి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించిన కార్మికవర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సింగరేణిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క గనిని కూడా ప్రారంభించలేదని, సింగరేణి సీఅండ్ఎండీ సంస్థ ఆదాయన్నంతటిని గత ప్రభుత్వానికే కట్టబెట్టారని అన్నారు. సింగరేణిలో జరిగిన ఆర్థిర్థి దోపిడిపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సంస్థలో నూతన గనులను ప్రారంభించేందుకు గుర్తింపు సంఘంగా కృషి చేస్తామని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరి మిర్యాల రంగయ్య, జనరల్ సెక్రటరి కె.రాజ్‌కుమార్, బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, ఉపాధ్యక్షుడు మల్లెల రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, పుల్లారావు, ఆవుల నాగరాజు, సురేందర్, సుబాని, శ్రీనివాసరావు, ప్రకాష్‌చారి తదితరులు పాల్గొన్నారు.